

ప్రతి దినపత్రిక
# సూర్య
గుంటూరు పల్నాడు
www.suryaa.com
గురువారం 13 నవంబర్ 2025 - పేజీలు 10


## పేదల సొంతింటి కల

# సాకారమైన వేళ

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాలను ప్రారంభించి, లబ్ధిదారులకు అందించిన కన్నా



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** పేదవర్గాల సొంతింటి కల సాకారమైన వేళ..చారిత్రాత్మక దినోత్సవం అని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని 31వ వార్డు నందు ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి సొంతిళ్లు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్ల కేవలం 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు తాళాలు

5లో



## ఎర్ర వాగులో మొసలి సంచారం

5లో..

## జిల్లాలో అదనంగా 264 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

### జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ద్వారా అదనంగా 264 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్

వివరాలు 5లో...

## పేదల గృహ నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరు స్వంత పక్కా ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల గృహ నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించిన 3,00,192 ఇళ్ల గృహప్రవేశాలలో భాగంగా వట్టి చెరుకూరు మండలం వింజనంపాడు గ్రామంలో కొంద్రు , శివయ్య, హుస్సేనమ్మ దంపతుల గృహప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. గృహ యజమానులతో కలిసి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశం చేశారు. ప్రభుత్వం తరపున కొంద్రు శివయ్య, హుస్సేనమ్మ దంపతులకు నూతన వస్త్రాలను జిల్లా కలెక్టర్ బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన

వివరాలు 5లో...

## పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని సాగనంపుదాం



-దాచేపల్లి నిరసన ర్యాలీ లో కాసు మహేష్ రెడ్డి
-ర్యాలీలో భారీగా పాల్గొన్న వైసిపి శ్రేణులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** విద్య కు సంబంధించి అత్యుత్తమ కోర్సు అయిన డాక్టర్ విద్య ను పేద విద్యార్థులకు దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని సాగనంపుదామని వైయస్సార్ కాంగ్రెస్ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం లో వైయస్ జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రం లో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీ, హస్పటల్స్ ను తీసుకువస్తే ప్రజలకు అబద్ధపు హామీలిచ్చి అధికారం లోకి వచ్చిన ఈ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ, హస్పటల్స్‌ను

## చేనేత కార్మికుల భారీ ర్యాలీ

### 40 శాతం మజూరి పెంపుదల కోరుతూ ప్రదర్శన




**మంగళగిరి,మేజర్ న్యూస్:** చేనేత కార్మికులకు 40 శాతం మజూరి పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళగిరిలో బుధవారం వందలాది మంది చేనేత కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పాత మంగళగిరిలోని భావనా ఋషి కళ్యాణ మండపం వద్ద ప్రారంభమైన ర్యాలీ, మెయిన్ బజార్ మీదుగా షరాఫ్ బజారులోని మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ముగిసింది. అనంతరం మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ నాయకులకు, మంగళగిరి చేనేత వస్త్ర ఉత్పత్తిదారులు విక్రయదారుల సంఘ ప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సమన్వయ కమిటీ కన్వీనర్ పిల్లలమర్రి బాలకృష్ణ, సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు, కూరపాటి కోటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ ౧ రెండు సంవత్సరాలకు ఒకసారి మజూరి పెంపుపై చేనేత కార్మిక సంఘాలు, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ మధ్య చర్చలు జరిగే పద్ధతి

5లో

# ప్రపంచ నిమోనియా దినోత్సవ అవగాహన సదస్సు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో వైద్యాధికారి డాక్టర్ ఇజాజ్ అబ్దుల్ రహమాన్ పాల్గొని మాట్లాడుతూ జీరో నుండి ఐదు సంవత్సరాల వయసుగల పిల్లలలో జ్వరము ,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తదితర లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి చికిత్స పొందవలసిందిగా తెలిపారు .పిల్లలకు తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు అందివ్వాలని, ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాల తో పాటు అదనపు ఆహారం ఇవ్వాల్సి ఉంటుందని, రెండు నుండి ఐదు సంవత్సరాల వయసులోపు పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు సకాలంలో టీకాలను ఇప్పించడం ఎంత అవసరమన్నారు. పిల్లలు ఆహారంను తీసుకోలేకపోవడం, వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకునేటప్పుడు చాతి లోపలికి పోవడం మొదలగు లక్షణాలను గుర్తించినప్పుడు తల్లిదండ్రులు అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించవలెనని తెలిపారు. దుగ్గిరాల ఆరోగ్య సిబ్బంది. ఇంటింటా సర్వే ద్వారా పిల్లలను గుర్తించడం జరుగుతుందన్నారు. పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వైద్యులను సంప్రదించి చికిత్స పొందవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజ ఆరోగ్య అధికారి సునీత, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వంకదార సుబ్బారావు, జూనియర్ అసిస్టెంట్ అలీఖాన్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గురజాల రంగా సెంటర్లోకాపు కమ్యూనిటీ హాల్ నూతన భవన నిర్మాణం ఏర్పాటు

**గురజాల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, గురజాల టౌన్ లోని రంగా సెంటర్ నందు నూతనంగా నిర్మాణం చేపట్టనున్న కాపు కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమాల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖరరెడ్డి పాల్గొనటం జరిగింది.

# ఘన ద్రవవ్యర్ధాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** అసిస్ట్ – ఐటీసీ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘన ద్రవ వ్యర్ధాల నిర్వహణపై అసిస్టు, ఐటీసీ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్పంచులకు, ఎస్ హెచ్ జి వివోఏలకు, సిఆర్పి లకు ఘన ద్రవ వ్యర్ధాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రంలో అసిస్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్ పిపిటీ ద్వారా ఘన ద్రవ వ్యర్ధాలు నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో ఉత్పత్తి అయ్యే వ్యర్ధాలను తడి పొడి చెత్తలుగా వేరు చేసి హరిత రాయబారులకి అందించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలాన్నారు. వాటి నందు ప్రాసెస్ తడి చెత్తను ఎరువుగాను పొడి చెత్తను రీయూజ్ రీసైకిల్ ద్వారా వాటి ఉత్పత్తిని తగ్గించడానికి కృషి చేయాలని తెలిపారు. ద్రవ వ్యర్ధాలను కూడా సోక్ పిట్లు ద్వారా కమ్యూనిటీ పిట్స్ ద్వారా వాటి యొక్క నిర్వహణ కూడా చేసి గ్రామాలలో రహదారులపై ఖాళీ ప్రదేశాలలో పారవేయ కుండా మురుగునీటి కాల్వ లోనే ఏ అడ్డంకులు లేకుండా ప్రవహించేలాగా ప్రయత్నం చేయాలన్నారు. అసిస్ట్ ట్రైనర్ సిహెచ్ బాలయ్య మాట్లాడుతూ..గ్రామాలలో తడి పొడి చెత్త వేరు చేసి సేకరించాలని తద్వారా గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగాతీర్చి దిద్దాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథాలను ఉపయోగించుకొని గ్రామాలలో పొడి చెత్త లేకుండా బహిరంగ ప్రదేశాల్లో పడ వేయకుండా పారిశుద్ధ్య గ్రామాలుగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మండల ఎంపీడీవో జి శ్రీనివాసరెడ్డి,ఎ పి ఓ వెంకటేశ్వర్ల, ఏపిఎం రమణ అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్పంచులు,ఎస్ హెచ్ జి మెంబర్స్, సి ఓ అనిల్ కుమార్ ,ఏసోబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఘణ ద్రవ వ్యర్ధాల నిర్వహణకు ,హరిత రాయబారులు చెత్త సేకరించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేసే ఐఏసి మెటీరియల్ కూడా పంపిణి చేయడం జరిగింది.

## గురజాలలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గురజాల మేజర్ న్యూస్:** గురజాల పరిధిలో మాడుగుల రహదారిలోని ఉమామహేశ్వర లో సిసిఐ పత్తి కొనుగోలు ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు ప్రారంభిస్తారని ఎడి శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు రైతులు స్లాట్ బుక్ చేసుకుని అమ్మకాలు జరపాలని సూచించారు క్వింటాకు మద్దతు ధర 8100 ఉందని ఆయన ప్రకటించారు.

## వి.వి.ఐ.టి. బాలోత్సవ్‌లో కూచిపూడిలో సెకండ్ ప్రైజ్ సాధించిన మయూక నాయుడు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు పరిధిలోని వాసిరెడ్డి వెంకటాద్రి మిస్ యు టఫ్ టెక్నాలజీ (వి వి ఐ టి )వారు ప్రతిష్టాత్మకంగా నవంబర్ 7, 8 ,9 తేదీల్లో నిర్వహించిన బాలోత్సవ్ పోటీలలో కూచిపూడి విభాగంలో కుమారి మయూక నాయుడు సెకండ్ ప్రైజ్ సాధించినట్లు నియో విజన్ డైరెక్టర్ అంజి రెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని తిరుగులేని ప్రతిభతో కూచిపూడి నాట్య విభాగంలో దూసుకు పోతుండడం తమకెంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. విజేత మయూకా నాయుడు చిన్నప్పటి నుండే కూచిపూడి విద్యను కాజా వెంకట సుబ్రహ్మణ్యం గురువు వద్ద నాట్యాన్ని అభ్యసిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కుమారి మయూకా నాయుడు ప్రతిభతో తమ పాఠశాలకు కూడా ప్రత్యేక గుర్తింపు లభించడం ఆనందంగా ఉందన్నారు. తమ పాఠశాలలో ఏడవ తరగతి విద్యను అభ్యసిస్తున్న కుమారి మయూక నాయుడు మరో నాటకంలో శకుంతల వేషధారణతో అందర్నీ అలరించినట్లు ఆయన వివరించారు. చిన్నారి మయూక నాయుడు మరింత ఎత్తుకు ఎదిగి ఉన్నత విద్యతో పాటు అలారం కళా రంగంలో ఉన్నత స్థితిలో రాణించాలని వారు ఆకాంక్షించారు.

# బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు చెక్కు అందజేత



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు యాక్సిడెంట్ కి గురై మృతి చెందిన కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేసిన శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఈ సంవత్సరం ఆగస్టు 9న తిరుపతి వెళ్తూ నెల్లూరు జిల్లా కావలి వద్ద యాక్సిడెంట్ కి గురై మృతి చెందిన "గురజాల నియోజకవర్గం, మాచవరం మండలం, కొత్తగణేషునిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త, తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యురాలు "నంబుల రుక్మిణీ" కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉండి ఇన్సూరెన్స్ రూపేణా వారి కుటుంబ సభ్యులకు రూ.5,00,000 (ఐదు లక్షల) రూపాయలను ఈరోజు పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అందజేయడం జరిగింది. పార్టీ జెండా మోసే కార్యకర్త గురించి, కార్యకర్త కుటుంబ సంక్షేమం గురించి ఆలోచించే మొదటి పార్టీ తెలుగుదేశం అని, ఇది ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త సగర్వంగా చెప్పుకొనే మాట. భారతదేశంలోనే ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసి కార్యకర్తల వారి కుటుంబ సభ్యులకు సహాయనిధిని అందచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తెలియజేయటం జరిగింది.

## గురజాల కాటన్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

**గురజాల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం,గురజాల. టౌన్ మాడుగుల రోడ్డులోని ఉమా మహేశ్వర కాటన్ నూజివీడు సీడ్స్ లిమిటెడ్(%చీూా%) నందు గురజాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది. అనంతరం పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించటం జరిగింది.



# వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ సంచాలకులు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని పెద కొండూరు గ్రామంలో తెనాలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు .గ్రామానికి చెందిన రైతు ఆళ్ళ మోహన రెడ్డి సాగు చేస్తున్న వరి పొలాలను పరిశీలించారు. వరి వంగడాలను సాగు చేసే విధానంలో ఆర్జీఎల్ 70 34 వరి చిరు సంచుల క్షేత్రం వాడుకలో ఉన్న సాంబ మసూరి రకం కంటే తెగుళ్లు చీడపెడల బెడద తక్కువగా ఆశించినట్లు గుర్తించారు. గింజల నాణ్యత పంటకనువుగా ఉండడం, బరువైన మరియు పొడవైన కంకులు చేనుపై పడిపోకుండా ఉంటుందని రైతులకు ఉపయోగపడుతుందన్నారు. ఆర్జీఎల్ 70 34 రకం 145 రోజుల పంట కాలంలో తక్కువ ఖర్చుతో మంచి దిగుబడి సాధించవచ్చునని ఎకరాకు 45 నుండి 50 బస్తాలు దిగుబడి వస్తుందని రైతు తెలియజేశారు తెలియజేశారు. విజయబాబు మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని, విశిష్ట సంఖ్య ఉన్న రైతులకు ,తదుపరి విడత పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలకు అర్హులు అవుతారని ,దీనికోసం గ్రామ రైతు సేవ కేంద్రం నందు ఉచితంగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో విస్తరణాధికారి సిహెచ్ ప్రజ్ఞాన బాబు, వి ఏ ఏ సాయికృష్ణ ,ఎంపీఈఓ ప్రియాంక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్, బస్టాండ్లలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** ఇటీవల ఢిల్లీ ఎర్రకోట సమీపంలో సంభవించిన పేలుడు ఘటన దృష్ట్యా, జిల్లా పోలీస్ వ్యవస్థను అప్రమత్తం చేస్తూ, జిల్లా వ్యాప్తంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేసి, ప్రజా రక్షణ కొరకు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. బుధవారం గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు ఆధ్వర్యంలో, జిల్లా భద్రత విభాగం ఆధ్వర్యంలో గుంటూరు రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్లలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలను ప్రేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, ఇతర ప్రమాదకర పదార్థాల గుర్తింపు మరియు నిర్వీర్యం చేసే శిక్షణ పొందిన పోలీస్ సిబ్బంది, ప్రత్యేక జాగిల బృందాలతో కలిసి నిర్వహించారు. గుంటూరు రైల్వే స్టేషన్ లో అదనపు ఎస్పీ ఏ. హనుమంతు, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, జిల్లా ఎం.టి. ఆర్.ఐ. శ్రీహరి రెడ్డి, ప్రభుత్వ రైల్వే పోలీస్ ఆర్.ఎస్. ఐ జ్యోతి, ఇతర అధికారులు, జిల్లా భద్రత విభాగం సిబ్బంది పాల్గొన్నారు. ఈ తనిఖీలలో రైల్వే స్టేషన్ పరిసరాలు, తినుబండారాల దుకాణాలు, ఇతర స్టాళ్లు, ప్రయాణికుల సామాను, ఆటో స్టాండ్, బైక్ స్టాండ్ ప్రాంతాలను బీడీ టీమ్ మరియు పోలీస్ జాగిలాలతో పూర్తిగా పరిశీలించారు. ఏవైనా అనుమానిత పదార్థాలు, వస్తువులు లేదా అనుమానిత వ్యక్తులు ఉన్నారేమో అనే దృష్ట్యా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఇదే విధంగా, బస్టాండ్ లో జిల్లా వెల్ఫేర్ ఆర్.ఐ.సురేష్ ఆధ్వర్యంలో, జిల్లా భద్రత విభాగానికి చెందిన శిక్షణ పొందిన జాగిల బృందాలతో కలిసి పార్సిల్ బుకింగ్ కౌంటర్లు, ప్రయాణికుల లగేజీలు, స్టాళ్లు తదితర ప్రాంతాలను పరిశీలించారు. పార్సిల్ వివరాలు, రవాణా మార్గాలు మరియు రవాణా చేసే వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి భద్రతా పరమైన చర్యలు చేపట్టారు. అనుమానిత లేదా ప్రమాదకర వస్తువుల రవాణాను అరికట్టి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా ఈ తనిఖీలు నిర్వహించామని పోలీసులు తెలిపారు. ప్రజలు ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 112 ద్వారా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఐఎమ్ఎ నూతన అధ్యక్షుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్‌కు 'మా-ఎపి' అభినందన



**తెనాలి, మేజర్ న్యూస్:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) తెనాలి శాఖకు నూతన అధ్యక్షుడిగా ఎంపికైన ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ కొత్తమాసు శ్యామ్ ప్రసాద్ ను మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ బుధవారం స్థానిక 'మా-ఎపి కార్యాలయంలో సత్కరించింది. మా-ఎపి' కార్యవర్గ సమావేశానికి నిర్మాత పవన్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సినీదర్శకుడు, సంస్థ వ్యవస్థాపకులు దిలీప్ రాజా మాట్లాడుతూ రోగులు డాక్టర్లల్లో దేవుడిని చూడగలగాలని చెప్పారు. విపత్కర పరిస్థితుల్లో ప్రతి డాక్టరు రోగిని బ్రతికించడానికి ఆఖరి అవకాశం వరకు ప్రయత్నించడం వేలకట్టలేని అంశమన్నారు. నూతనంగా ఐఎంఎ కు సారథ్యం వహిస్తున్న డాక్టర్ శ్యామ్ ప్రసాద్ నేతృత్వంలో తెనాలి లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని దిలీప్ రాజా కోరారు. ఐఎమ్ఎ నూతన కార్యవర్గంలోని ఇతర డాక్టర్లందరికి 'మా-ఎపి' శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనకు జరిగిన సత్కారానికి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ సమాధానమిస్తూ ' మా-ఎపి ' కార్యవర్గ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నటులు మిలటరీ ప్రసాద్, అమీర్ చౌదరి, కారుమూరు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం దారుణం

## -వైకాపా ఇంచార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి

**మంగళగిరి, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గంలో కళాశాల ప్రైవేట్ వ్యతిరేకంగా నిరసన ర్యాలీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి దొంతి రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ అప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు పాల్గొన్నారు. మంగళగిరి నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీతో మిద్దె సెంటర్ మీదుగా మెయిన్ బజార్ నుండి గాలిగోపురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుండి నడుచుకుంటూ నిరసన ర్యాలీ చేపట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళల ఆధ్వర్యంలో గౌతమ్ బుద్ధ రోడ్డు అంబేద్కర్ సెంటర్ వద్ద మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఇంచార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) పద్ధతిలో ప్రైవేటు సంస్థలకు అప్పగించాలనే నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు పెద్ద ఎత్తున నష్టపోతారన్నారు.సుమారుగా రూ.600 కోట్ల నిధులతో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టి వైద్య భవనం నిర్మాణం జరుపుకోగా ఇప్పుడు దాన్ని పీపీపీ విధానంలో ప్రైవేట్ పరం చేయడానికి కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గమన్నారు. ఎమ్మెల్సీ హనుమంతరావు మాట్లాడుతూ ప్రైవేటీకరణను ప్రజలు తీవ్రంగా




వ్యతిరేకరిస్తున్నారని, దీనిని అర్థం చేసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలే తప్ప వైద్యాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెడితే పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. మాజీ అప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు మాట్లాడుతూ ప్రజలకి ఉపయోగపడే పనులు చేయాలే తప్ప ప్రజలను మోసం చేసి ఇబ్బందులు గురి చేసే ప్రైవేటీకరణ విధానం కరెక్ట్ కాదన్నారు. రాజకీయ పార్టీలు ప్రజలకు ఉపయోగపడే పనులు మాత్రమే చేయాలని ప్రజలను మోసం చేసి ఇబ్బందులకు గురి చేయకూడదని కళాశాల ప్రైవేటీకరణకు పూర్తిగా ప్రజలు వ్యతిరేకం తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఆకురాతి రాజేష్, నాలి వెంకటకృష్ణ, అమరా నాగయ్య, వేల్పుర ఎలీషా, తాడిపోయిన శివ గోపయ్య, సయ్యద్ గౌస్, పులగం సందీప్ రెడ్డి, మాదాల గోపికృష్ణ, కొండమడుగుల గోపి రెడ్డి, చిలువూరి ఫిలోమిన, సంకె సునీత, పచ్చల రత్నకుమారి, మల్లవరపు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో 14న మధుమేహంపై ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** "ప్రపంచ మధుమేహ నిరోధక దినం" సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో "మధుమేహం ఉచిత స్క్రీనింగ్ పరీక్ష శిబిరం ,శాస్త్రీయ అవగాహన సభ" ఈ నెల 14న నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ టి. సేవ కుమార్ డాక్టర్ బి. సాయికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు .శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు గుంటూరు అమరావతి రోడ్ లోని ఆలా హాస్పిటల్ వెనుకగల తన్వికా ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఈ శిబిరంను గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్, చల్లా ఓబులేసు ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి .నందకిషోర్, శాస్త్రీయ అవగాహన సభలో ముఖ్య వక్తగా ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ భరణి బెల్లం , కార్యక్రమం సమన్వయకర్తలు డాక్టర్ ఈదర కృష్ణమూర్తి, డాక్టర్ డి. అమరలింగేశ్వరరావు, ఐఎంఏ గుంటూరు శాఖ ఉపాధ్యక్షులు, డాక్టర్ మోపర్తి శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ చిలకల శ్రీనివాసరెడ్డి తదితరులుపాల్గొంటారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

**సాయంత్రం వైద్యులకు సీఎం ఈ కార్యక్రమం..**

14వ తేదీ సాయంత్రం 8 గంటలకు జీఎంఏ హాల్లో ఐఎంఏ వైద్యులకు "మధుమేహం చికిత్సలో ఆధునిక ఆవిష్కరణ"లపై నిరంతర వైద్య విద్యా కార్యక్రమం ఉంటుందని, ఆ కార్యక్రమంలో ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కొంగర శ్రీకాంత్ ప్రసంగిస్తారన్నారు. వైద్యులందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

# జోహ్రాన్ మమ్దాని విజయం మార్పుకు నాంది

## - కె.ఎస్. లక్ష్మణరావు, శాసనమండలి మాజీ సభ్యులు




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అమెరికా ఆర్థిక రాజధాని న్యూయార్క్ లో డెమొక్రటిక్ సోషలిస్ట్ గా విజయ బావుటా ఎగిరేసి ప్రపంచంలో మార్పుకు నాంది పలికి ప్రత్యామ్నాయ మార్గాన్ని జోహ్రాన్ మమ్దాని చూపెట్టారని శాసనమండలి మాజీ సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు తెలిపారు. బుధవారం గుంటూరులోని జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దాని విజయంపై విశ్లేషణ కార్యక్రమానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్త కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ జోహ్రాన్ మమ్దాని విజయం ఆర్థిక అసమానతల పై, జీవన వ్యయ సంక్షోభం పై విజయంగా అభివర్ణించారు. అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా లాంటి వాళ్ళ విమర్శలను సైతం ఎదుర్కొని, లక్షమంది వాలంటీర్ల సహకారంతో సు స్పష్టమైన ఎన్నికల ప్రణాళికను ప్రజల ముందు ఉంచి భారీ విజయం సాధించారన్నారు. ట్రంప్ పాలన పట్ల విసిగి వేసారిన న్యూయార్క్ ఓటర్లు జోహ్రాన్ మమ్దాని విజయం వైపు మొగ్గారన్నారు. ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.హనుమంత రెడ్డి ప్రసంగిస్తూ తల్లిదండ్రుల నుండి నేర్చుకున్న ప్రగతిశీల భావాలు, ఆఫ్రికానా స్టడీస్ నేపథ్యం మమ్దాని విజయానికి పునాదులు వేశాయన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ న్యూయార్క్ లో ఉన్న పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు లాంటి సమస్యలు ఆంధ్రప్రదేశ్ లో కూడా కొనసాగుతున్నా యని, జోహ్రాన్ మమ్దాని విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఆంధ్రప్రదేశ్ లో ప్రజలను భాగస్వాములను చేసి ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల వైపు దృష్టి సాధించేందుకు కృషి జరగాలన్నారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ. ఆర్. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ జోహ్రాన్ మమ్దాని ఎన్నిక ట్రంప్ ఆర్థిక, రాజకీయ, విదేశాంగ విధానాల వ్యతిరేక విజయంగా అభివర్ణిస్తూ భవిష్యత్తులో రాబోవు ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ గెలవలేదనే సంకేతాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అడిషనల్ ఎస్పీ కె. వి.చలపతిరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ నేత వల్లూరి సదాశివరావు, బత్తుల కోటేశ్వరరావు, సదాశివన్, ఆలా అనంత రామయ్య, కొల్లి రంగారెడ్డి, నరేంద్ర, విఠల్ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో బడ్డీ కొట్టు అందజేత

**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని 30వ వార్డు కు చెందిన చెందిన షేక్ రహంతుల్లా తన జీవనోపాధి నిమిత్తం బడ్డీ కొట్టు ఇవ్వాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కు ఇటీవల వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి నారా లోకేష్ బుధవారం స్థానిక టీడీపీ నేతల చేతుల మీదుగా బడ్డీ కొట్టును అందజేయించారు. తనకు బడ్డీ కొట్టును అందజేయించిన మంత్రి నారా లోకేష్ కు రహంతుల్లా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,30 వ వార్డు అధ్యక్షులు భైరబోయిన శివశంకర్, పట్టణ కమిటీ కార్యదర్శి భైరబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.వి.ఆర్ లో సందడిగా కార్తీక శోభ



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** కార్తీక మాసం భారతీయ సంస్కృతికి ప్రతిబింబమని, ఆధ్యాత్మికత మనసుకు ప్రశాంతతను అందించి, జీవితానికి వెలుగు ప్రసాదిస్తుందని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఆర్.వి.ఆర్ , జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల "ఉమెన్స్ వెల్ఫేర్ కమిటీ" ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వాతావరణంలో "కార్తీక శోభ" కార్యక్రమం సందడిగా నిర్వహించారు. విద్యార్థినులు భక్తి భావంతో, సృజనాత్మక ప్రతిభతో కార్తీక మాసానికి సంబంధించిన సాంప్రదాయ చిహ్నాలు, దీపాల అలంకరణలు, దేవతా చిత్రాలతో అద్భుతమైన రంగోలీలు రూపొందించారు. ఇలాంటి పోటీలు విద్యార్థులలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, కళాత్మక ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తాయని కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్%డ%డి డైరెక్టర్ డా. కె.రవీంద్ర చేతుల మీదుగా ప్రోత్సాహక నగదు బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల "ఉమెన్స్ వెల్ఫేర్ కమిటీ" కన్వీనర్ డా.కె.రాధారాణి పర్యవేక్షించారు.



## ఆక్స్ఫర్డ్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలోని స్థానిక ఏటి అగ్రహారం ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల యందు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.బాలల దినోత్సవాన్నీ పురస్కరించుకొని పాఠశాలలో చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో భాగంగా ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, డాన్స్ పోటీలు,ఉక్తలేఖనం, చిత్రలేఖనం, మరియు వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను నిర్వహించడం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికి తీసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుటకు ఎంతగానో దోహదపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీతామహాలక్ష్మి పేర్కొన్నారు.ఈ పోటీలలో 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ బాలల దినోత్సవం ఘనంగా జరపడానికి సహకరించిన విద్యార్థులు తల్లిదండ్రులకు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి పాఠశాల యజమానియానికి ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.



## గురజాల అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం

**గురజాల మేజర్ న్యూస్:** గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు , గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖర్ రెడ్డి గురజాల ఆర్డీవో మురళీకృష్ణ జిసిడివో రేవతి డి.ఎల్.డి.వోగణ్రా నాయక్ మరియు గురజాల నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన తాహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, ఎలక్ట్రికల్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు మరియు సంబంధిత అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, కేజీబీవీ హాస్టల్స్ అధికారులు, ఏపీ మోడల్ స్కూల్ అధికారులు, గురుకుల పాఠశాలల అధికారులు పాల్గొనడం జరిగింది. రాష్ట్రంలోనే మొదటి సారి వెల్ఫేర్ హాస్టల్స్ ఆధారిటీస్ తో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం గురజాల నియోజకవర్గంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ హాస్టల్స్ కి అవసరమైన మౌలిక వసతులపై చర్చించడం జరిగింది. వెల్ఫేర్ హాస్టల్స్ బిల్డింగ్ మరమ్మతులు, అవసరమైన మౌలికవసతులను కల్పించి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశించడం జరిగింది.

## బోదకాలు వ్యాధి నిర్ధారణ కై రాత్రి పూట రక్త పూతల నమూనాల సేకరణ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని మోరంపూడి గ్రామంలో బోధ వ్యాధి నిర్ధారణకు రక్తపూ తలను జిల్లా మలేరియా అధికారి టి .మురళీకృష్ణ సుబ్బరాయణం తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కొన్ని నిర్దేశిత గ్రామాలలోను పట్టణాల్లో బోధ వ్యాధి నిర్ధారణకి రాత్రిపూట పరీక్షలు. నిర్వహిస్తున్నామని, ఈ వ్యాధి ఆడ క్యూలెక్స్ దోమ కు ట్టడం వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంద అన్నారు .దోమ మానవ శరీరంలోకి మైక్రో ఫైలేరియా ప్రవేశించడం ద్వారా, బోధ వ్యాధికి గురి కావడం జరుగుతుందని అన్నారు. మైక్రో ఫైలేరియాని గుర్తించేందుకు రాత్రిపూట పరీక్షలు మాత్రమే చేయవలసి ఉందని ,అందువల్ల గ్రామాలు ,పట్టణాల్లో ఈ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. బోధ వ్యాధి కేసులను గుర్తించడం వలన అంగవైకల్యం రాకుండా చూడడం ,ఒకరి నుండి మరొకరికి వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈకార్యక్రమంలో తెనాలి సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి ,దుగ్గిరాల పి హెచ్ సి డిప్యూటీ హెల్త్ అధికారి వంకదార సుబ్బారావు, హెల్త్ అసిస్టెంట్ జి. శ్రీనివాసరావు, డి. శివరామకృష్ణ ,ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

### -మానవత్వం చాటుకున్న ఖిద్మత్ టీమ్

మంగళగిరి, మేజర్ న్యూస్: ఆపదలో ఉన్న పేదవారికి తమ వంతు సహాయం అందజేసే ఖిద్మత్ టీమ్ సభ్యులు మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారకనగర్ కు చెందిన షేక్ మీరావలి అనే వృద్ధుడు ఇటీవల ప్రమాదవశాత్తూ జారిపడటంతో కాలు విరిగింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం నగరానికి చెందిన ఖిద్మత్ టీమ్ సభ్యులు బుధవారం ఆయన నివాస గృహానికి చేరుకుని రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. మంచి మనస్సుతో మానవత్వంతో ముందుకు వచ్చి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేసిన ఖిద్మత్ టీమ్ సభ్యులకు బాధితుని కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖిద్మత్ టీమ్ సభ్యులు షేక్ షఫీ, మూసా, షేక్ ఖాదర్ బాషా, షేక్ బషీర్, షేక్ మహబూబ్, షేక్ బాజి (బచ్చే) తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో పసుపు దువ్వ వేలం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో బుధవారం పసుపు దువ్వ ను వేలం నిర్వహించారు. యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి ,యార్డ్ ఉన్నత శ్రేణి కార్యదర్శి జెవి సుబ్బారావులు పాల్గొని వేలంపాటలను నిర్వహించారు. వేలంపాటలో పలువురు ధరావత్తు.ను చెల్లించి పాటలో పాల్గొన్నారు .పసుపు దువ్వ నలభై ఎనిమిది వేల రూపాయలకి, వేలంపాటలో దక్కించుకున్నారు . గత ఏడాది కంటే ఈ ఏడాది నా సిరకంగా ఉన్నట్లు పాటదారులు అతి తక్కువ ధరకే వేలంలో దక్కించుకున్నట్లు తెలిపారు. పసుపు దువ్వ ను వేలంలో పొందిన పాటదారులు కార్యాలయంలో నగదును జమ చేసి రసీదు తీసుకుని వెళ్లాలన్నారు .వేలం నగదును మార్కెట్ యార్డ్ ఖాతాలో . జమ చేయడం జరుగుతుందని యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి కార్యదర్శి జేవి సుబ్బారావు తెలిపారు.



# 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

### - స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న మంత్రి నారా లోకేష్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు బుధవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 73వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు అందజేశారు. లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ నైపుణ్యం ఉన్న ఆర్థిక పరిస్థితులు సహకరించక ఇంటికే పరిమితమైన మహిళలకు అవకాశాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మంత్రి నారా లోకేష్ స్త్రీశక్తి ద్వారా కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మీ, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, మాజీ జడ్పీటీసీ దండమూడి శైలజ, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నే కుసుమ, తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కృష్ణవందన తదితరులు పాల్గొన్నారు.

# పేదల గృహ నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత



మొదటి పేజీ తరువాయి

సభలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ లోని పది సూత్రాల్లో పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ సాధన ముఖ్యమైన అంశం అన్నారు. ప్రభుత్వం పీఎంఏవై 1.0 ద్వారా రాష్ట్రంలో ఒకేసారి మూడు లక్షల ఇళ్ళు గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించారని, దీనిలో భాగంగా జిల్లాలో 11,000 ఇళ్లు నిర్మించాలని లక్ష్యాన్ని నిర్దేశించగా 97% పూర్తి చేసి గృహప్రవేశాలు చేస్తున్నామన్నారు. సొంత స్థలాల్లో పక్కా గృహాలు నిర్మించుకోవడానికి అర్హత ఉన్న లబ్ధిదారులందరూ నవంబర్ 30వ తేదీ లోపు పీఎంఏవై 2.0 సర్వేలో నమోదు చేసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు పీఎంఏవై 2.0 అర్బన్ లో ఇళ్ల నిర్మాణాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. గ్రామంలో కొంత మంది గ్రామస్తులు రహదారి సమస్యను జిల్లా కలెక్టర్ కు తెలపగా సర్వే చేసి సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# పేదల సొంతింటి కల సహకారమైన వేళ

మొదటి పేజీ తరువాయి

అందిస్తున్నాం. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చర్యలు చేపట్టి 3 లక్షల గృహాలను పేదలకు చంద్రబాబు అందించనున్నారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా 3 లక్షల ఇళ్లను పూర్తి చేసి సామూహిక గృహ ప్రవేశాలకు ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టిందన్నారు. జగన్ రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటం తప్పించి పేదలకు గృహాలను పూర్తి చేసి ఇచ్చింది లేదు. "ఇళ్లు కాదు, ఊళ్లే నిర్మిస్తాం" అని చెప్పి రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ ఏవి కల్పించకుండానే పెండింగ్ లోనే ఉన్న ఇళ్లకు గృహ ప్రవేశాలు చేసి చేతులు దులుపుకున్నారనీ విమర్శించారు. గత ప్రభుత్వం పేదల కలలకు తాళం వేసింది, ఈ ప్రభుత్వం ఆ తాళం తెరిచి గౌరవంగా ఇల్లు ఇస్తుంది. సమగ్ర గృహ నిర్మాణం – అభివృద్ధికి మరో సోపానమన్నారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం మా ప్రభుత్వం లక్ష్యమన్నారు. జగనన్న లే అవుట్లు నిర్ణయించక ముందే వైసీపీ నేతలు ఆ భూములను బినామీ పేర్ల మీద కొని తిరిగి ప్రభుత్వానికే 3 రెట్లు ఎక్కువ ధరతో అమ్మి కోట్లకు పడగలెత్తారనీ దుయ్యబట్టారు. ముందుగా లబ్ధిదారుల ఇళ్లను ప్రారంభించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తున్న

# కూటమి ప్రభుత్వాన్ని సాగనంపుదాం



మొదటి పేజీ తరువాయి

ప్రైవేటు పరం చేసి పేదలకు ప్రభుత్వ వైద్యం,పేద విద్యార్థులకు వైద్య విద్య ను దూరం చేస్తున్న దుర్మార్గపు కార్యక్రమానికి నిరసనగా వైయస్ జగన్ ఆదేశాల మేరకు బుధవారం దాచేపల్లి లో కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.పట్టణం లోని నారాయణపురం సిపిఐ కళ్యాణ మంటపం నుండి నగర పంచాయతీ కార్యాలయం వరకు వైసిపి నాయకులు, కార్యకర్తలు చేపట్టిన భారీ నిరసన ర్యాలీ ని మహేష్ రెడ్డి ముందుండి నడిపించారు.ఈ ర్యాలీ రైల్వే స్టేషన్ రోడ్, బంగ్లా సెంటర్, రాష్ట్ర రహదారి, బస్టాండ్, కోట్ల బజారు మీదుగా నగర పంచాయతీ కార్యాలయం వరకు సాగింది.ర్యాలీ కి భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు ర్యాలీ ఆసాంతం కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం నగర పంచాయతీ కార్యాలయం లోని సూపరింటెండెంట్ కు కాసు మహేష్ రెడ్డి, నాయకులు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ తో వినతి పత్రం అందించారు.అనంతరం దాచేపల్లి నగర పంచాయతీ కార్యాలయం ఎదుట కాసు మహేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించేందుకు రాష్ట్రం లో 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చి నిర్మాణం చేపట్టి వేల కోట్ల ఆస్తులు సంపద సృష్టిస్తే ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలను పూర్తి చేయలేని అసమర్థ కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు పరం చేస్తుందని దుయ్యబట్టారు.రాజీ లేని పోరాటాలతో ఈ ప్రభుత్వాన్ని మెడలు వంచి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అడ్డుకుంటామని మహేష్ రెడ్డి ఉద్ఘాటించారు.మరింత పోరాటం ఉధృతం చేస్తామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నిరసన ర్యాలీ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ టిజివి కృష్ణారెడ్డి, నగర పంచాయతీ ఛైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మునగా రమాదేవి పున్నారావు, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ కందుల జాన్, వైస్ ఎంపీపీ సత్తార్, మున్సిపల్ వైస్ చైర్మన్లు విజయ్, ఖాదర్ భాషా,పట్టణ, రూరల్ పార్టీ అధ్యక్షులు షేక్ టామటా సుభాని, కోట కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు జంగా నారాయణ,మందపాటి రమేష్ రెడ్డి,బుర్రి విజయ్ కుమార్ రెడ్డి,కలకంద ఆంధ్రెయ్య, షేక్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ మందపాటి వీరారెడ్డి,కొమ్మినేని రవి,కోలా జంపాల రెడ్డి, పరిమి బాబు, ముడి విక్టర్,నాగెండ్ల అనిల్, కుంపటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల భారీ ర్యాలీ



మొదటి పేజీ తరువాయి

ఉందని, ఈసారి ఆ కాలపరిమితి 19వ తేదీతో ముగియనుందని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి చేనేత కార్మికుల జీవనోపాధి కష్టసాధ్యమైందని, అందువల్ల కనీసం 40 శాతం మజూరి పెంపు అవసరమని వారు డిమాండ్ చేశారు. మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జొన్నాదుల వరప్రసాద్ (మణి), వస్త్ర ఉత్పత్తిదారులు విక్రయదారుల సంఘ అధ్యక్షులు కాసుల రవి మాట్లాడుతూ చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ సమర్పించిన మెమోరాండాన్ని స్వీకరించామని, త్వరలో తమ కమిటీ సమావేశంలో చర్చించి చేనేత కార్మిక సంఘ నాయకులను చర్చలకు ఆహ్వానిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు డోకిపర్తి రామారావు, బత్తుల గిరి, జంజనం వెంకటసుబ్బారావు, భీమిశెట్టి బాలతేడేరు, కౌతవరపు వెంకటేశ్వరరావు, దొడ్డి ఈశ్వరరావు, వి. దుర్గాప్రసాద్, సాదు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో అదనంగా 264 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

మొదటి పేజీ తరువాయి

ఎస్ కే ఖాజావలి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పై రాజకీయపార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా. టి సేవా కుమార్, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి చిరతనగండ్ల వాసు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి వైవీ సుబ్బారావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి సునీల్ కుమార్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కె శివరామయ్య, జనసేన పార్టీ ప్రతినిధి సిహెచ్ త్రినాధ్ పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1200 మంది ఓటర్ల కంటే అధికంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం రేషనలైజేషన్ చేసి అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. వీటిపై మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు తీసుకొని తుది ప్రతిపాదనలను సిద్ధం చేశామన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 264 అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుకు, ఒక పోలింగ్ కేంద్రం సమీప పోలింగ్ కేంద్రంలో కలిపివేయడానికి ప్రతిపాదించామన్నారు. దీనితో గతంలో జిల్లాలో ఉన్న 1920 పోలింగ్ కేంద్రాలు 2183 కు పెరుగుతాయని వివరించారు. వీటితోపాటు 88 పోలింగ్ కేంద్రాలు ప్రదేశాల మార్పుకు,13 పోలింగ్ కేంద్రాల పేరు మార్పుకు ప్రతిపాదించామన్నారు. తుది ప్రతిపాదనలను ఆమోదం కోసం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి అందించామన్నారు. ఈ సమావేశంలో ఈఆర్వోలు డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు చల్లా ఓటులేసు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర వాగులో మొసలి సంచారం

మొదటి పేజీ తరువాయి

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పిడుగురాళ్ల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజి పక్కన, హొసన్నా మినిస్ట్రీస్ ఎదురుగా గల ఎర్ర వాగులో మొసలి సంచారం చేస్తున్నది. దీనితో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఈ ప్రాంతంలో మొసలి సంచారం పెరగటానికి ఇటీవల కురిసిన వర్షాలు, వరదలు వలన ఎగువన నీటిమట్టం పెరగటం లేదా ఆహారాల లభ్యత తగ్గటం వంటి కారణాలు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగులోకి ఎవరు వెళ్ళరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మొసలి సంచారానికి భారీ వర్షాలు కురిసినప్పుడు మొసల్లు తమ సహజ అవసాలైనా నదులు చెరువులు నుండి బయటకు వస్తాయి వర్షాలు వల్ల ఆహార వనర్లు తగ్గటం వల్ల మొసలు కొత్త ప్రదేశాల కోసం వెతుకుతాయి. స్థానికులు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మొసలి కనిపించిన ప్రాంతాలకు వెళ్ళకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. అధికారులు మొసలిని సురక్షితంగా పట్టుకొని సరైన ప్రదేశానికి తరలించే చర్యలు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేద్దాం

### ప్రారంభోత్సవ , భూమి పూజ కార్యక్రమాలలో పాల్గొన్న కన్నా

**సత్తెనపల్లి , మేజర్ న్యూస్ :** గ్రామాల్లో శాశ్వత అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేస్తానని, ప్రజాప్రతినిధులు అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని భట్లూరు గ్రామం నందు నలభై లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. ముప్పైఆరు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోయే హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం, పత్తి కొనుగోళ్లు సజావుగా కొనసాగాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ :** జిల్లాలో రైతుల నుండి ధాన్యం, పత్తి కొనుగోలు సజావుగా కొనసాగేలా అధికారులు అన్ని ముందస్తు చర్యలు పటిష్టంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. 2025-26 ఖరీఫ్ సీజన్ రైతు సేవ కేంద్రాల ద్వారా , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ధాన్యం కొనుగోలు , సిసిఐ ద్వారా పత్తి కొనుగోలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియలో ధాన్యం నాణ్యత ప్రమాణాల మీద శ్రద్ధ వహించాలన్నారు. ధాన్యం తేమ శాతం నిర్దిష్ట ప్రమాణాలలో ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతు సేవ కేంద్రం వద్ద నియమించిన టెక్నికల్ అసిస్టెంట్ ధాన్యం తేమ శాతం జాగ్రత్తగా పరిశీలించాలి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అన్ని మాయిశ్చర్ మీటర్లు సక్రమంగా క్యాలిబ్రేషన్ చేయించుకుని అన్ని విధాలుగా సంసిద్ధముగా ఉండాలని ఆదేశించారు. తెనాలి, కొల్లిపర మండలాల్లో ఈ నెల 28 నుండి వరి కోతలు ప్రారంభమవుతాయని, ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనే సంచులు ముందస్తుగానే రైతు సేవ కేంద్రాలలో ఏర్పాటు చేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్లు తమ పాత్రను సమర్థంగా నిర్వహించాలని, రైతులకు పూర్తిగా అండగా ఉండాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కార్యకలాపాలలో, జి.పి.ఎస్ అమర్చిన వాహనాలు మాత్రమే ధాన్యం రవాణా కోసం ఉపయోగించాలని తెలిపారు. ఈ

❖మాయిశ్చర్ మీటర్లు సక్రమంగా క్యాలిబ్రేషన్ చేయించుకోండి

❖జిల్లా అధికారులకు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాలు..



వాహనాల వివరాలను ముందస్తుగా పోర్టల్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు, జి.పి.ఎస్ అమర్చిన వాహనాల వివరాలను సేకరించాలని ఆదేశించారు. జి.పి.ఎస్ అమర్చిన వాహనాలను సక్రమంగా ఉపయోగించి, రవాణా ప్రక్రియను సులభతరం చేసి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుపై రూపొందించిన ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ధాన్యంలో పోర్ట్ ఫైడ్ రైస్ కలిసిందో లేదో కనుగొనే కిట్ ను ఆవిష్కరించి పని చేసే విధానాన్ని పరిశీలించారు. పత్తి కొనుగోలుపై మాట్లాడుతూ పత్తి సేకరణలో తరచూ తలెత్తే సందేహాలను స్పష్టంగా నివృత్తి చేయాలని స్పష్టం చేశారు. పత్తి కొనుగోలుకు సంబంధించి రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు అందకుండా చర్యలు తీసుకోవా లని వ్యవసాయ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. తేమ శాతంపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో వున్న తాడికొండ, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, గుంటూరు లలో పత్తి కొనుగోలు కేంద్రాలు వున్నాయని, ప్రత్తిపాడు లోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు. తేమ శాతం 12 కన్న తక్కువ వున్న కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, పౌర సరఫరా సంస్థ జిల్లా మేనేజర్ కె.తులసి , వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి కోమలి పద్మ , తెనాలి రవాణా అధికారి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

◆రైతులకు ఇబ్బంది కలిగించే సీసీఐ నిబంధనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తా

◆శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా( సిసిఐ )కొత్తగా తీసుకొచ్చిన నిబంధనలతో రైతులకు కలగనున్న ఇబ్బందుల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు మాజీ మంత్రి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ చెప్పారు. బుధవారం పట్టణంలోని అమరావతి మేజర్ కాలువ వద్ద ఉన్న లక్ష్మీ కాటన్ ట్రేడ్ లో సీసీఐ కేంద్రాన్నిశాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉంటేనే సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు చేస్తారని 12 శాతం దాటితే రేటు తగ్గుతుందని అన్నారు. ప్లాస్టిక్ గోతాల్లో కాకుండా లూజుగా పత్తి సీసీఐ కేంద్రాలకు రైతులు తీసుకురావాలని కోరారు. సీసీఐ కఠిన నిబంధనలను ముఖ్యమంత్రి తో సిసిఐ బాధ్యులతో మాట్లాడించి రైతులకు మేలు చేసేలా నిబంధనలు సడలించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజక వర్గంలోని రైతులు సీసీఐ కేంద్రాల సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శోభారాణి, లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల వార్డు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ఇంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం..



**వినుకొండ మేజర్ న్యూస్ :** పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. నూజెండ్ల మండలం గుర్రప్ప నాయుడుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఎన్టీఆర్ గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేయడం సంతోషకరమన్నారు. వినుకొండ నియోజకవర్గంలో 6273 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహాలు మంజూరు అయ్యాయని, గుర్రప్ప నాయుడుపాలెం లో 15 మందికి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. గృహాలు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. రానున్న మూడున్నర ఏళ్లలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి కూటమి ప్రభుత్వం ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. వైసిపి పాలనలో పేదల ఇంటి కలను నిర్వీర్యం చేశారని,4.73 లక్షల ఇల్లు రద్దుచేసి పేదలకు అన్యాయం చేశారని విమర్శించారు. 2.73 లక్షల మంది పేద లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకుంటే నాటి వైసిపి ప్రభుత్వం బిల్లులు చెల్లించక ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీల నోట్లో మట్టి కొట్టారని దుయ్యబట్టారు. పేదల నాడుకునేందుకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మరోవైపు అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని, నివేశన స్థలం లేని లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ప్రభుత్వం ఇస్తుందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,నూజండ్ల మండలం టిడిపి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 14న టీడీపీ నూతన కమిటీల ప్రమాణస్వీకారం

### - ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు, వినుకొండ నియోజకవర్గ పరిధిలోని మండల/పట్టణ పార్టీ అధ్యక్షులు , క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ అనుబంధ కమిటీల నూతన సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు శ్రీ జీవీ ఆంజనేయులు తెలిపారు.తేదీ 14-11-2025 (శుక్రవారం) మధ్యాహ్నం 02:30 గంటలకు వినుకొండ పట్టణంలోని గంగినేని కళ్యాణ మండపం నందు జరుగుతుంది.కావున, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.

## ఫిరోజ్ బాషా ఉపాధ్యాయులందరికీ ఆదర్శం

### - శాసనసభ్యులు యరపతినేని




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఇటీవల విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ప్రశంసలు అందుకున్న నేపథ్యంలో, షేక్ ఫిరోజ్ బాషా, తుమ్మలచెరువు మెయిన్ పాఠశాల ఉపాధ్యాయుడిని, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురజాల నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల పట్టణంలోని మార్కెట్ యార్డ్ వేదికగా సత్కరించడం జరిగింది. మన పల్నాడు జిల్లా ముఖ్యంగా గురజాల నియోజకవర్గానికి మంచి గుర్తింపును తీసుకొచ్చినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. షేక్ ఫిరోజ్ బాషా ఉపాధ్యాయులందరికీ ఆదర్శమని, అలాగే స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. అలాగే త్వరలో తుమ్మలచెరువు మెయిన్ పాఠశాలను సందర్శిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత షేక్ ఫిరోజ్ బాషా, యుటిఎఫ్ సంఘ నాయకులు గుబ్బా విజయసారథి, షేక్ ఖాసింపీరా, కె వి ఎస్ ఎన్ ప్రసాద్, పొట్లూరి నాగేశ్వరరావు, నరమాల హనుమంతరావు, ఎంవి సాంబశివరావు, గోను ప్రసాద్ రావు, బాజీ, దేవదాస్, టీడీపీ నేతలు సయ్యద్ అమీర్ అలీ, అంగులూరి గురుమూర్తి, చింతపల్లి హసన అహ్మద్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ బాజీ, తుమ్మలచెరువు టీడీపి నాయకులు పాల్గొని ఫిరోజ్ బాషా మాష్టారును అభినందించారు.

## వైఎస్ జగన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు మైలాపూర్ రాజేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి కమ్యూనిటీ ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఆర్థిక,సామాజిక సమస్యలు, పేద రెడ్డి కుటుంబాల పరిస్థితి, రైతులు,యువత ఎదుర్కొంటున్న సవాళ్లు వంటి అంశాలపై విశదంగా చర్చించారు. రెడ్డి కమ్యూనిటీ ఐక్యత, సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలు వంటి అంశాలపై కూడా పరస్పర చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి, రెడ్డి కమ్యూనిటీ అభివృద్ధి, ఐక్యతకు తాము ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటారని తెలిపారు.రెడ్డి కమ్యూనిటీ సర్వతోముఖ అభివృద్ధి కోసం సొసైటీ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు మైలాపూర్ రాజేష్ రెడ్డి తెలిపారు.

## మంగళగిరి పట్టణ ఎస్టీయూ అధ్యక్షునిగా సైదా నాయక్





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని బీ ఆర్ నగర్ మున్సిపల్ హైస్కూల్ లో బుధవారం ఎస్టీయూ మంగళగిరి పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా కే సైదా నాయక్, ఉపాధ్యక్షులు ఇసునూరి వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి డీ ఉషా కుమారి, ఆర్థిక కార్యదర్శి డీ శామ్యూల్, గౌరవాధ్యక్షులు ఉషా లక్ష్మి, జాయింట్ కార్యదర్శి కే పద్మజా రాణి, జిల్లా కార్యదర్శులుగా పీ వెంకటేశ్వర్లు, లలిత సాయి బోస్ లతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. ఈ సందర్భంగా అధ్యక్షులు సైదా నాయకులు మాట్లాడుతూ టీచర్స్ ప్రధాన డిమాండ్లైన పీఆర్సీ తోపాటు టీచర్ల పోస్టులు భర్తీ సమస్యలపై పోరాడుతామన్నారు. విద్యార్థుల ప్రగతికి, టీచర్ల సర్వీస్ రూల్స్ కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీ కే సుబ్బారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిమళ్ల ప్రసాద్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు బాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఎండీ సలార్ బేగ్ ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించారు.

## 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని మాచవరం గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 58వ గ్రంథాల వారోత్సవాలును నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ శాఖ అధికారిణి బి. సుజాత , తెలిపారు. 14లో జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు, 15 పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ యోద్యమ నాయకుల స్మరించుకోవడం, 17న కం టు ది లైబ్రరీ ఎవర్రి సండే ప్రోగ్రాం పై విద్యార్థులు అవగాహన, 18న ఉదయం వ్యాసరచన పోటీలు, మధ్యాహ్నం చిత్రలేఖనం పోటీలు, 19న ఉదయం మెహంది డిజైన్స్ పోటీలు, మధ్యాహ్నం క్విజ్ పోటీలు, 20న బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముగింపు జరుగుతుందని సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు విద్యార్థులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల బూత్ లెవెల్ కమిటీ సమావేశం



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఈ రోజు వినుకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో వినుకొండ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి, అలాగే నియోజకవర్గ మరియు మండల బూత్ లెవెల్ కమిటీల ఏర్పాటు గురించి చర్చించబడింది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ గార్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ – "కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల పట్ల అవలంబిస్తున్న %ట్రా% విధానం పేదల వైద్యం దూరం చేసే చర్య. ప్రభుత్వం ఈ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి" అని అన్నారు. వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోయపాటి రామాంజనేయులు మాట్లాడుతూ – "పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అన్ని స్థాయిల్లో కమిటీలను త్వరలోనే ఏర్పాటు చేస్తాము. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను %ట్రా% విధానంలో నడిపే ఆలోచనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది మరియు దీని మీద గట్టిగా పోరాటం చేస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి బోయిన ప్రసన్న కుమార్, రాష్ట్ర మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గిద్దె కరీముల్లా ఖాన్ వినుకొండ టౌన్ ప్రెసిడెంట్ నాగూర్ భాషా పల్నాడు జిల్లా అసంఘటిత కార్మిక సంఘం అధ్యక్షుడు విజయ్ పిడుగు , వినుకొండ రూరల్ ప్రెసిడెంట్ అడపాల శ్రీనివాసరావు సుధాకర్, కందుల దేవ, బాలి రెడ్డి బీ స్టీవెన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది

- సెంటు పట్టా పేరుతో జగన్ భారీ దోపిడికి తెరలేపాడు
- ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. నగరంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద నిర్మించనున్న ఇంటికి కూటమి నాయకులు బుధవారం భూమి పూజ నిర్వహించారు. మంగళగిరి 10వ వార్డుకు చెందిన దేవరకొండ రమణకు ఇంటికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద రూ. 2.50 లక్షలు నిధులు మంజూరు కాగా కూటమి నాయకుల చేతులపై ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణానికి మొత్తం రూ. 2.50 లక్షల యూనిట్ విలువలో కేంద్రం రూ. 1.50 లక్షలు, రాష్ట్రం రూ.లక్ష అందిస్తుందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్ల కేవలం 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్ళు పూర్తి చేసి పేదలకు తాళాలు అందిస్తున్నట్లు తెలిపారు. గత 16 నెలల్లో 2,85,557 గృహాలను పూర్తి చేయడమైందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా 3 లక్షల ఇళ్లను పూర్తి చేసి సామూహిక గృహ ప్రవేశాలకు ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టిందన్నారు. 2014–19లో పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు పట్టణాల్లో 1.5, గ్రామాలలో 2 సెంట్లు ఇచ్చి పేదల పెన్నిదిగా చంద్రబాబు నిలిస్తే దాన్ని సెంటుకే కుదించి పేదల ద్రోహిగా జగన్ రెడ్డి నిలిచిపోయాడని ఆరోపించారు. 2014–19లో టిడ్కోతో కలిపి 12 లక్షల గృహాలను పూర్తి చేసి పేదలకు అందిస్తే జగన్ రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటం తప్పించి పేదలకు గృహాలను పూర్తి చేసి ఇచ్చింది లేదన్నారు. పైగా ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ లబ్ధిదారులకు రూ.920 కోట్ల బకాయిలా చెల్లించకుండా నిలిపివేశారని ఆరోపించారు. నేడు కూటమి ప్రభుత్వం ఇళ్లతో పాటు రోడ్లు, నీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, ఎంటీఎంసీ జనసేన అధ్యక్షుడు మునగపాటి మారుతీ రావు, టీడీపీ మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ తెలుగుయువత అధ్యక్షులు వంగర హనుమాన్, వార్డు అధ్యక్షులు గంజి మల్లేశ్వరరావు, ఉదతా లావణ్య, బిట్రా మాధురి, బిట్రా నాగరాజు, వీణ, గోరంట్ల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఆర్ విధానం పై అవగాహన అవసరం





**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు టి జె పి ఎస్ కళాశాల జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో చల్లావారిపాలెంలో ఏర్పాటు చేసిన వారం రోజుల ప్రత్యేక శిబిరం లో భాగంగా బుధవారం "సి పి ఆర్ శిక్షణ మరియు ప్రథమ చికిత్స " అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచ్ ఆరుదల సాంబ శివరావు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ దివ్యతేజోమూర్తి విచ్చేశారు. వీరు మాట్లాడుతూ నేటి కాలంలో మానవులు తీసుకునే ఆహారపదార్ధాల వలన గుండెకు సంబంధించిన కొన్ని రకాల వ్యాధులు వస్తున్నాయని, అలా రాకుండా ఉండాలి అంటే సరైన ఆహారం, అదేవిదంగా ఒత్తిడి తో కూడిన జీవన విధానం మార్చుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ అంకిత భావంతో సేవ చేయాలని చెప్పారు. గౌరవ అతిధిగా విచ్చేసిన సచివాలయం సెక్రటరీ సత్యానంద్ మాట్లాడుతూ అనుకోకుండా జరిగే ప్రమాదల నుండి సాటి మనుషులను కాపాడటం మానవ ధర్మం అని, వాళ్ళను కాపాడాలంటే మనకు కొంత ప్రథమ చికిత్స మీద అదే విదంగా సి పి ఆర్ మీద అవగాహన ఉండాలని, ప్రతి ఒక్కరూ ముందుగా శిక్షణ తీసుకుంటే సాటి మనుషులకు ప్రాణం పోసిన వాళ్ళం అవుతామని చెప్పారు. నరసరావుపేట రెడ్ క్రాస్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి కాలంలో ఎక్కువగా యువత లో గుండెకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని, మనకు ఇటువంటి పరిస్థితులు ఎదురైతే డాక్టర్ అందుబాటులో లేని పరిస్థితులలో మనం వాళ్ళని సి పి ఆర్ విధానం ద్వారా కాపాడవచ్చని చెప్పారు. 100 మంది గ్రామం లో యువతకు సి పి ఆర్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జాతీయ సేవా పథకం కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, డి డి యు %డ% జి కె వై అధ్యాపకులు వెంకట్, ఎన్ ఎస్ ఎస్ లీడర్స్ వంశీ, బాలాజీ, సంతోష్, మరనాత, నిఖిత, నందిని, సాయి జ్యోతి, డి డి యూ %డ% జి కె వై విద్యార్థులు, అదే విదంగా 50 మంది వాలెంటర్లు పాల్గొన్నారు. గ్రామ సేవ చేస్తున్న టి జె పి ఎస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలెంటర్స్ ని సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం అభినందనలు తెలియచేశారు.

# పెట్టుబడుల సదస్సును భగ్నం చేసేందుకు జగన్ కుట్ర..

- కోటి సంతకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న జగన్
- విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం
- ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వినుకొండ మేజర్ న్యూస్ : సిఐఐ పెట్టుబడుల సదస్సును భగ్నం చేసేందుకు జగన్ కుట్రలు పన్నుతున్నాడని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. బుధవారం చీఫ్ విప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్దాలు, అసత్య ప్రచారాలు,కోటి సంతకాల పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 1550 కోట్లు ఖర్చు చేయటమే తప్ప ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధుల కేటాయించని జగన్ రెడ్డి నేడు ధర్నాలు, నిరసనలు చేసే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. నేటికీ ఫౌండేషన్ కూడా వేయని మెడికల్ కాలేజీలు ఉన్నాయని, పులివెందులతో సహా ఒక్క కాలేజీ కూడా పూర్తి చేయటం నాటి వైసిపి ప్రభుత్వానికి చేతకాలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పెట్టుబడి రావటం ఇష్టంలేని జగన్, వైసిపి నేతలు పెట్టుబడుల సదస్సును భగ్నం చేసేందుకు ఇటువంటి కుట్రలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. పిపిపి మోడ్ ద్వారా 500 ఉన్న మెడికల్ సీట్లు 1750 కి పెరుగుతాయని, అంతేకాకుండా 110 మెడికల్ ఫ్రీ సీట్లు పేద విద్యార్థులకు అందుతాయని, కాలేజీల ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుతుందన్నారు. పిపిపి మోడ్ అంటే జగన్కు అర్థం కాకపోవటం విచారకరమన్నారు. పేద విద్యార్థులకు ఫ్రీ మెడికల్ సీట్లు రావడం, పేదలకు ఫ్రీగా కార్పొరేట్ వైద్యం అందడం జగన్మోహన్ రెడ్డికి ఇష్టం లేదని, అందుకే ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి సంక్షేమం దిశగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు వెళు తుంటే ఓర్చుకోలేని వైసిపి బురద చల్లడమే పనిగా పెట్టుకోవడం అత్యంత హేయమని అన్నారు. పేదలకు మంచి వైద్యం, విద్య అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రతి పేదవానికి 25 లక్షలు హెల్త్ ఇన్సూరెన్స్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తూ ఒకపక్క సంక్షేమం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసిపి అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలు సహించరని తగిన విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# న్యూమోనియా రహిత సమాజ స్థాపనే లక్ష్యం

## న్యూమోనియా వ్యాధి పై అవగాహన పోస్టర్లు ఆవిష్కరణ



– కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** న్యూమోనియా వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. న్యూమోనియా వ్యాధి పై అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. ప్రతీ సంవత్సరం నవంబర్ 12 న ప్రపంచ న్యూమోనియా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఊపిరితిత్తులలో అసాధారణ ద్రవం చేరడం వల్ల శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిని కల్గించే పరిస్థితిని న్యూమోనియాగా పరిగణించడం జరుగుతుందని చెప్పారు. ఊపిరితిత్తులలో నెమ్ము చేరడం అని కూడా అంటారని తెలిపారు. నవంబర్ 12 నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు సాన్స్ (న్యూమోనియా లక్షణాలను త్వరగా గుర్తిద్దాం.. పిల్లల బాల్యాన్ని ఊపిరి పీల్చుకోనిద్దాం) ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సాన్స్ కార్యక్రమంలో ఇంటింటి సర్వేను ఆశా కార్యకర్తలు, ఏ. ఎన్. ఎమ్ లు, సి.హెచ్.ఓ లు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ ముగ్గురు ఒక బృందంగా ఇంటింటికి వెళ్లి 5 సంవత్సరాలలోపు పిల్లలను గుర్తించి వారికి న్యూమోనియా లక్షణాలు పరీక్షించి, ఒకవేళ ఉంటే పి.హెచ్.సి వైద్యాధికారి కి రెఫర్ చేస్తారన్నారు. ఆశాకార్యకర్తలు రెఫర్ కేసులను పి.హెచ్.సి వైద్యులు కు చూపించి అవసరమైన చికిత్స అందేలా చూస్తారని తెలిపారు. న్యూమోనియా పై అవగాహన కల్పిద్దాం...న్యూమోనియా లేని సమాజాన్ని ఏర్పరచుకుందాం... అని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి మాట్లాడుతూ దేశంలో 5 సంవత్సరాల లోపు పిల్లల మరణాలు న్యూమోనియా వల్ల ప్రతీ ఏటా అధికంగా జరుగుతున్నాయన్నారు. న్యూమోనియా ముఖ్యంగా 5 సంవత్సరాల లోపు పిల్లలకు, తక్కువ పౌష్టికాహారం తీసుకునే పిల్లలకు, 60 సంవత్సరాలు పైబడిన వారికి వచ్చే అవకాశాలు ఎక్కువన్నారు. పిల్లల మరణాలను నిరోధించడానికి సాన్స్ ప్రోగ్రాం ప్రతీ సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఎక్కువ సమయం పొగకు గురికావడం, వాతావరణంలో మార్పులు, చాలా తక్కువ వ్యాధి నిరోధక టీకాల స్థాయి కల్గి ఉండుట, పౌష్టికాహారం సరిగ్గా తీసుకోక పోవడం, బిడ్డకు సరైన వెచ్చదనం కల్గించక పోవడం వంటివి న్యూమోనియా రావడానికి కారణాలు అన్నారు. జలుబు, దగ్గు, త్వరగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకోవడంలో పక్కలు(రిబ్స్) ఎగరు వేయటం, అధిక జ్వరం, తల్లి పాలు, ఆహారం తీసుకొనక పోవుట, దడ, నిద్రమత్తు, ఛాతి అధికంగా కొట్టుకోవడం, అధిక బద్దకం, చురుకుగా లేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. క్షేత్ర స్థాయిలో విరివిగా న్యూమోనియా పై అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి - ఐకమత్యం తో ..నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడదాం

●పదవులు పొందినవారు బాధ్యతగా పనిచేయండి ●శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ






**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సంస్థాగత పదవులు పొందిన వారు బాధ్యతాయుతంగా ఐకమత్యంతో పనిచేసి స్థానిక సంస్థల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు మండల, క్లస్టర్ ,యూనిట్, గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో కన్నా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయనతోపాటు నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాశ్ నారాయణ, ఇతర ముఖ్య నేతలు ఉన్నారు. ముందుగా అన్ని కమిటీల సభ్యులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ దేశంలో క్రమశిక్షణ, అంకితభావం కలిగిన శ్రేణులు తెలుగుదేశం పార్టీ సొంతమన్నారు. రూ.100 రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు , మంత్రి వర్యులు నారా లోకేష్ కల్పించారని వివరించారు.అమరావతి రాజధాని రావటంతో మన భూముల విలువలు పెరిగాయని స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో రాజధాని ఎక్కడ అంటే పేరు చెప్పే పరిస్థితి కూడా లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. చెప్పిన మాట ప్రకారం మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం. రు 5000, కేంద్ర ప్రభుత్వం రు.2000 కలుపుకొని రూ 7000 రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రూ. 12,500 ఇస్తామని చెప్పి కేవలం 7500 మాత్రమే ఇచ్చిందని విమర్శించారు.అన్నదాత సుఖీభవ మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంటే జగన్ వాటిని చూసి ఓర్వలేక విషప్రచారాలు చేస్తున్నాడని మండిపడ్డారు. జగన్ హయంలో రాక్షస, అరాచక పాలన సాగిందన్నారు. కార్యక్రమంలో ముప్పాళ్ళ ,సత్తెనపల్లి మండలం,రాజుపాలెం , నకరికల్లు, పట్టణ పార్టీల అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, ఆళ్ల అమరేశ్వరరావు, అంచుల నరసింహారావు, వేల్పుల రాజు, మస్తాన్ వలి, ఏ ఎం సి చైర్మన్ శోభారాణి, నాగోతు సౌరయ్య, చౌట శ్రీనివాసరావు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

# వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా పొందిన పి హెచ్ డి పట్టా పొందిన వీర రాఘవయ్య




**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** రాయలసీమ విశ్వ విద్యాలయం లో జరిగిన 4వ స్నాతకోత్సవం లో వైస్ ఛాన్సలర్ ఆచార్య వి వెంకట బసవరాజు చేతుల మీదుగా క్వాంటుం క్రిప్టోగ్రఫీలో సమర్పించిన పరిశోధనా గ్రంధానికి గాను పీ.హెచ్.డి పట్టా అందుకున్న స్థానిక పి.ఏ.యస్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి వీర రాఘవయ్య. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జస్టిస్ యస్. అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ కె. మధు మూర్తి. ఈ కార్యక్రమం నద్దేశించి గవర్నర్ గారు మాట్లాడుతూ డాక్టరేట్ పొందిన అభ్యర్థులు అందరు విజన్ 2040 లో భాగస్వాములై భారత దేశ అభివృద్ధి లో పాలు పంచుకోవాలి చూసించి నారు.ఈ సందర్భంగా డా. జి. వి రాఘవయ్యకు అభినందనలు తెలిపిన వారిలో కళాశాల ప్రెసిడెంట్ కాళహస్తి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ నర్రా బాలకృష్ణ, ట్రెజరర్ లావు ఆది శేషయ్య, యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు మరియు కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# శిరిగిరిపాడులో అభివృద్ధి పనులకు శ్రీకారం

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** శిరిగిరిపాడు గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రూ.20 లక్షల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్లకు టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "గ్రామ అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఇంటికీ సౌకర్యవంతమైన రహదారులు అందించడమే లక్ష్యమని" తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాదిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# టిడ్కో గృహాలను పరిశీలించిన కమిషనర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు ప్రాంతంలోని టిడ్కో గృహ సముదాయాన్ని బుధవారం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు టిడ్కో సిబ్బంది వినోద్, పావని తో కలిసి పర్యటించారు. ఆ ప్రాంతంలో ఎన్ని ఫ్లాట్లు ఉన్నది, ఎంతమంది ప్రజలు ఈ గృహ సముదాయంలో నివాసం ఉంటున్నది టిడ్కో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు నీటి సరఫరా, వీధిలైట్లు, మ్యాన్ హోల్స్ పేరు వంటి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆ ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో గమనించిన ఆయన జెసిబి తో వెంటనే శుభ్రం చేయించాలని సిబ్బందిని ఆదేశించారు.అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అప్పలనాయుడు మాట్లాడుతూ టిడ్కో గృహాల వద్ద ఉన్న మౌలిక వసతులు పారిశుధ్య నిర్వహణ వంటివి పరిశీలించడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు చెత్త సేకరణ, కాలువలు శుభ్రం చేయించుట వంటి పనులు చేస్తున్నట్టు చెప్పారు. గృహాలలో వచ్చే చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా పురపాల సంఘ వాహనానికి అందించి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఈ సూరిబాబు, శానిటరీ గుమ్మడి ప్రసాద్, సచివాలయ సిబ్బంది అజయ్, కౌసల్య, వీరకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.




# విఠం రాజు పల్లి మానసిక చెవిటి వికలాంగులు

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ మండలం విటమ రాజు పల్లి గ్రామం నందు గల వ్జీ ఆన్స్ ఉషోదయ స్కూల్ చెవిటి మరియు మానసిక వికలాంగుల పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు 75 కిలో బియ్యం సబ్బులు కొబ్బరి నూనె మరియు బ్రష్షు టూత్ పేస్ట్ లు ఈపూరు ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన పి జి టి ఆంగ్ల ఉపాధ్యాయులు వల్లెపు శ్రీను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నేను ఇటువంటి మిషనరీ సంస్థలో చదువుకున్నానని అందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం పేద విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల నిర్వాహకురాలు నిర్మల జ్యోతి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలపై జగన్ అండ్ కో ముఠా అసత్య ప్రచారం

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జగన్ అధికారంలో ఉన్న సమయంలో 2021లో కేంద్ర ప్రభుత్వం 17 వైద్య కళాశాలలు మంజూరు చేసిందని. ఈ కళాశాలలన్నిటిని సక్రమంగా నిర్మాణం చేపట్టకుండా కేంద్రం నిధులను పక్కదారి పట్టించి పులివెందులలో దాదాపుగా రూ.400 కోట్లతో వైద్య కళాశాలను నిర్మించారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ ఆరోపించారు. గుంటూరు నగరం అమరావతి రోడ్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో ఉన్న 16 మెడికల్ కాలేజీల నిర్మాణాలను గాలికి వదిలేసారని విమర్శించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో బాపట్ల వైద్య కళాశాలకు 530 కోట్లు కేటాయిస్తే అసలు పనులే మొదలు పెట్టకుండా దాదాపుగా 22.10కోట్ల రూపాయలు నిధులు లూటీ చేశారన్నారు.. పిడుగురాళ్లలో కొంతవరకు నిర్మించిన అక్కడ నిధులు గోల్మాల్ జరిగాయని తెలుస్తోందన్నారు. ఇంకా 11 కళాశాలలు ప్రారంభమే కాలేదని కొన్ని వివరాలను మీడియా ముందు ప్రదర్శించారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, తోట శ్రీనివాస్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ధారా అంబేద్కర్ సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూరుశాతం ఉత్తీర్ణత కు కృషి చేయాలి

-జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నూరుశాతం సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సీవీ రేణుక అన్నారు. బుధవారం ఆమె మంగళగిరిలోని సి.కె. జూనియర్ కాలేజ్ హైస్కూల్ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ ఏ.-%×% పరీక్షల నిర్వహణను పరిశీలించి, పాఠశాల ప్రాంగణంలోని శుభ్రత, పారిశుధ్యాన్ని అభినందించారు.పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడిన ఆమె, ఎస్.ఎస్.సి. పరీక్షల్లో పాటించవలసిన నియమాలు, ఉత్తీర్ణత సాధించేందుకు ఉపయోగపడే చిట్కాలను వివరించారు. ఉపాధ్యాయులతో సమావేశమై, పదవ తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య అధ్యక్షులు చింతక్రింది కనకయ్య, కరస్పాండెంట్ గంజి చిరంజీవి, ప్రిన్సిపాల్ అత్తోట రత్నబాబు, హెచ్.ఎం. ఎ.వి.ఎస్. వరలక్ష్మి పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జ్ (ఆర్సీ) గా పనిచేసేందుకు విలేకరులు కావలెను. వాటిలో నరసరావుపేట, వినుకొండ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి చిలకలూరిపేట, పెద్దకూరపాడు మండలాల నుంచి దాచేపల్లి, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్, రొంపిచర్ల మండలాలకు విలేకరులు కావలెను. సంప్రదించేందుకు

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్), ఫోన్ నెం 63011 07116

# మోనియా లేని సమాజ స్థాపనే లక్ష్యం

## - డాక్టర్ ప్రియాంక



**తెనాలి, మేజర్ న్యూస్ :** న్యూమోనియా వ్యాధి రహితవ సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం అని నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. బుధవారం ప్రపంచ న్యూమోనియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 12 న న్యూమోనియా ప్రపంచ న్యూమోనియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. నవంబర్ 12 నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు " న్యూమోనియా లక్షణాలను త్వరగా గుర్తిద్దాం - పిల్లల బాల్యాన్ని ఊపిరి పీల్చుకోనిద్దాం " అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. న్యూమోనియా నివారణ కొరకు ఇంటింటి సర్వే ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, స్టాఫ్ నర్స్ సునీత, ఫార్మసిస్ట్ శిరీష, హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత, డి ఈ ఓ హరికృష్ణ , రాము తదితరులు పాల్గొన్నారు.

# చీమలమర్రి గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**నకరికల్లు మేజర్ న్యూస్ :** నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి వారు పరిశీలించడం జరిగినది. వరిలో ప్రస్తుతం బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు కనిపిస్తుంది. వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు బి ఎల్ బి లక్షణాలు:- ఆకులపై: ఆకుల అంచుల నుండి నీటితో తడిసినట్టు ఉండే పసుపు లేదా తెల్లటి చారలు కనిపిస్తాయి. ఇవి క్రమంగా ఆకు మొత్తం వ్యాపిస్తాయి. ఆకుల రంగు: ఆకులు పసుపు-బూడిద రంగులోకి మారి ఎండిపోతాయి. బ్యాక్టీరియా స్రావం: తెల్లటి జిగురు బిందువులు (బ్యాక్టీరియా స్రావం) ఉదయం పూట ఆకులపై కనిపిస్తాయి. ఇవి ఎండిపోయి చిన్న పసుపు రంగు పూసల్లాగా మారతాయి. ఇన్ఫెక్షన్ కారణంగా ఆకులు పూర్తిగా ఎండిపోతాయి. దీని నివారణకు గాను యూరియా ఎరువును పై పాటుగా చల్లటం వాయిదా వేయవలసినదిగా సూచించినారు. ఒక ఎకరాకు 20- 25 కిలోల పొటాషి ఎరువును పైపాటుగా చల్లవలసినదిగా రైతులకు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దిలీప్ కుమార్ గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్ రాజశేఖర్ రెడ్డి మరియు గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న విత్తనాల కొనుగోలు లో జాగ్రత్తలు పాటించండి




**తెనాలి, మేజర్ న్యూస్ :** రబీ సీజన్లో వేసే జొన్న, మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆర్ విజయబాబు కోరారు. రూరల్ మండలం కొలకలూరు, నందివెలుగు గ్రామాలలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన పాల్గొన్నారు. సందర్భంగా తెనాలి సహాయ వ్యవసాయ సంచాలకుల తెనాలి ఆర్.విజయ బాబు మాట్లాడుతూ రబీ సీజన్ లో వేసే జొన్న, మొక్కజొన్న విత్తనములు కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాముపోడ తెగులు నివారణకు నాటివో 80 నుండి 120 గ్రాములు లేదా టిల్ట్ 120 గ్రాములు పిచికారి చేయాలని తెలిపారు. మెడవిరుపు తెగులుకు ఫ్యూజి వన్ 350 యం.ఎల్ పిచికారి చేసుకోవాలని సూచించారు. విత్తనాలుకొనుగోలు చేయడానికి ముందు రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు తప్పనిసరిగా విత్తనాల కొనుగోలు బిల్లును తీసుకొనవలెనని అన్నారు. ఎరువులు కూడా సిఫారసు చేసిన ప్రకారమే వాడాలని, మోతాదుకు మించి ఎరువులు వాడితే నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. వరి కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతున్నదని మద్దతు ధర కింటల్ గ్రేడ్ వన్ రకానికి రూ. 2389 , సాధారణ రకమునకు రూ. 2369 ధర ఉన్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. సుధీర్ బాబు, నంది వెలుగు ఎం పి టి సి టి. విజయలక్ష్మి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సుభాని, ఏ ఈ ఓ పి.మురళి, వి ఏ ఏ లావణ్య , ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సామాజిక మార్పుకు చిహ్నం ఎన్టీఆర్

**■ఘనంగా టిడిపి నియోజకవర్గ గ్రామ వార్డు మండల ఇన్చార్జిల ప్రమాణ స్వీకార మహోత్సవం**

**■ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు ఆలపాటి**



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో తెనాలి నియోజకవర్గ గ్రామ వార్డు యూనిట్ క్లస్టర్ ఇన్చార్జిలు తెనాలి పట్టణ మండల కొల్లిపర మండలం అనుబంధ కమిటీల ప్రమాణస్వీకారం మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెనాలి టిడిపి ఇంచార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటీలలో ఎన్నికైన వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తెనాలి నియోజకవర్గ లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలు విచ్చేసిన కార్యకర్తలను, నూతన కమిటీలను ఉద్దేశించి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఏకచత్రాధిపత్యంగా రాజకీయాలు చేస్తూ పేద బడుగు బలహీన వర్గాలను అభివృద్ధికి నోచుకోకుండా చేస్తున్న రోజుల్లో అవతార పురుషుడు అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి సామాజిక మార్పుకు నిలువెత్తు చిహ్నం అయ్యారని అన్నారు.అటువంటి పార్టీలో కార్యకర్తలుగా వివిధ స్థాయిల్లో నాయకులుగా నియమింపబడటం గర్వకారణం అని తెలిపారు. తాను రాజకీయ ప్రవేశం చేసినప్పుడు పార్టీ అధికారంలో లేదని పార్టీని ఏవిధంగా అధికారులు తీసుకురావాలా అన్న ఆలోచనతోనే ఆనాడు పనిచేయటం జరిగిందని గుర్తు చేశారు. పార్టీకి నష్టం కష్టం కలిగినా ఆదుకునే విధంగా కార్యకర్తలు ఉండాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో తెనాలికి ప్రత్యేక స్థానం ఉందని అటు రాజకీయాలలో ఇటు కళా రంగంలో తో పాటు పోరాటాలకు పురిటిగడ్డగా తెనాలి అటువంటి తెనాలిలో మనం ఉండడం ఎంతో సంతోషకరమని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాతనే పల్లెల్లో సిమెంట్ రోడ్లు వచ్చి ఆయన సంగతిని అందరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. అదే స్ఫూర్తితో నారా లోకేష్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గ్రామాలలో 29 వేల కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో పేద బడుగు బలహీన వర్గాలకు గుడ్డ సంక్షేమం ఇవ్వడంతో పాటు సమాజంలో స్త్రీలకు ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని అన్నారు. నేడు రాష్ట్రంలో 175 స్థానాలకు 164 సీట్లు ఈ రోజున గెలవడంలో పవన్ కళ్యాణ్ పాత్ర ఎంతైనా ఉందని గుర్తు చేశారు. అందరం కలిసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ రాష్ట్రాన్ని దోచుకుని అధోగతి పాలు చేశాడని, ఆనాడు పెద్ద చిన్న తేడా తెలియకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు నేడు అడ్రస్ లేకుండా పోయారని ఎద్దేవా చేశారు. రాజకీయాలలో బోర్లా పడిన వాడు తిరిగి లేవడం సంగతిని గుర్తు చేసుకోవాలని, ఇప్పటికైనా అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. తనను శాసనముల సభ్యునిగా గెలిపించి నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అవతార పురుషుడు అన్న ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో అందరూ సమర్థవంతంగా పనిచేసే తమ ప్రతిభను చూపి మరింత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ కుద్దూస్ ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్ టిడిపి నాయకులు జొన్నాదుల మహేష్ అన్నం పిన్నారావు, బ్రహ్మేశ్వరరావు, వంగసాంబిరెడ్డి రమాదేవి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనధికారిక పార్కింగ్లను తొలగించండి

## - కమిషనర్ పులి శ్రీనివాసులు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలోని ట్రావెలర్స్ బంగ్లా నుండి నగరంపాలెం 3 బొమ్మల సెంటర్ వరకు ప్రధాన రహదారి వెంబడి అనధికారికంగా పార్కింగ్ నిషేధమని, పార్కింగ్ చేసిన వాహనాలను 24 గంటల్లోగా (గురువారం) స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే ట్రాఫిక్ పోలీసులు, జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది సమన్వయంతో వాటిని జెసిబిలతో తొలగిస్తారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ నగరంపాలెం మెయిన్ రోడ్ లో పార్క్ చేసిన ట్రావెల్స్ బస్ లను తొలగింపుని నేరుగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ వంతెనల పనుల దృష్ట్యా నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుందని, ప్రధాన రహదారులపై వాహనాలు రోజులతరబడి పార్కింగ్ చేసి సమస్య మరింత జటిలం అవ్వడానికి కారణమవుతున్నారన్నారు. ఇప్పటికే పలుమార్లు టిబి బంగ్లా నుండి నగరంపాలెం 3 బొమ్మల వరకు ఇరువైపులా అనధికారికంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలని తెలియచేసినా స్పందించడంలేదని, గురువారా నికి తొలగించకుంటే సదరు వాహనాలను ట్రాఫిక్ పోలీసులు, జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది జెసిబిల ద్వారా తొలగిస్తారని, అందుకు పూర్తి భాధ్యత సంబందిత వాహన యజమానులే వహించాల్సి ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు, జిఎంసి పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో ప్రధాన రోడ్లపై ఆక్రమణలు లేకుండా చూడాలని ఆదేశించారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, డిప్యూటీ సిటి ప్లానర్ సూరజ్, ట్రాఫిక్ సిఐ సింగయ్య, డిఈఈ కళ్యాణరావు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లా



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం కొండలరాయుని పాలెం గ్రామానికి చెందిన షేక్ పెద్దషేకులు అనారోగ్యంతో నరసరావుపేటలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో, వారిని పరామర్శించిన వైయస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ %ూాజ% మెంబర్, లివినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు లి వారి ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దషేకులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు.

# ప్రజల ఆరోగ్యానికి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లు: పాల్ సింగ్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** దోహదపడతాయని రోజు రోజుకి విస్తరిస్తున్న నగరాల్లో చెత్త డంపింగ్ యార్డ్ లు లేకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లు దోహదపడతాయని పంజాబ్ ప్రభుత్వ స్పెషల్ సెక్రెటరి పర్మీందర్ పాల్ సింగ్ అన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్టడీ టూర్ లో భాగంగా బుధవారం పంజాబ్ నుండి స్పెషల్ సెక్రెటరి పర్మీందర్ పాల్ సింగ్, పగ్వారా కార్పోరేషన్ కమిషనర్ అక్షిత గుప్తా, పిఎంఐడిసి సీనియర్ మేనేజర్ సిమర్జీత్ కౌర్ లు గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నాయుడుపేటలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ని పరిశీలించారు. తొలుత ప్లాంట్ సామర్థ్యం, పనితీరు, అవసరమైన వ్యర్థాలు, ఏపి మున్సిపాల్టీల నుండి ఎంత చెత్త వస్తుంది, ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది, ఉత్పత్తి అయిన విద్యుత్ వినియోగం, విక్రయాలు, వ్యర్ధాల నుండి వచ్చే బూడిద నిర్వహణ, పర్యావరణ అంశాలు, ప్లాంట్ ఏర్పాటుకు పెట్టుబడి తదితర వివరాలను జిందాల్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ జిందాల్ ప్లాంట్ నిర్వహణలో వ్యర్ధాల తరలింపుకు గుంటూరు నగరపాలక సంస్థ నోడల్ కార్పోరేషన్ గా ఉండి, ప్రతి రోజు షుమారు 4 వందల టన్నుల వ్యర్ధాలను పంపుతున్నామన్నారు. దీని వలన గుంటూరు నగరంలో ఎక్కడా డంపింగ్ యార్డ్ లు లేకుండా వీలు పడుతుందన్నారు. అలాగే ఏటుకూరు రోడ్ లో వెట్, విండ్రో, వర్మి కంపోస్ట్ యూనిట్స్ ద్వారా ఘన వ్యర్ధాలను నిర్దేశిత ఎన్జీటి గైడ్ లైన్స్ మేరకు నిర్వహణ చేస్తున్నామని తెలిపారు. అనంతరం పంజాబ్ అధికారుల బృందం జిందాల్ ప్లాంట్ లోని టిప్పింగ్ ఫ్లోర్, గ్రాప్ కంట్రోల్ రూమ్, బాయిలర్స్, ఫ్లూ గ్యాస్ క్లీనింగ్ సిస్టం, సిబ్బంది, డీసిఎస్ కంట్రోల్ రూమ్ లు, వాటి పనితీరును అడిగి తెలుసుకొని, ప్లాంట్ కెపాసిటి, ప్రస్తుతం వస్తున్న వ్యర్ధాలు, పంపుతున్న మునిసిపాలిటీలు, రోజువారీ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, వ్యర్ధాల నిర్వహణ వంటి సమగ్ర వివరాల డాక్యుమెంట్ అందించాలని కోరారు. పర్యటనలో జిఎంసి సిఎంఓహెచ్ డాక్టర్ పి.శాంతి కళ, జిందాల్ ప్లాంట్ ఏపి ప్రెసిడెంట్ ఎంవీ చారి బృందం పాల్గొన్నారు.

# మహిళతో అసభ్యప్రవర్తన కేసులో నిందితుడికి జైలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** మహిళ ఇంట్లోకి రాత్రి వేళ అక్రమంగా ప్రవేశించి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి జలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బాపట్ల జిల్లా కొల్లూరు మండలం తాడిగిరిపాడుకు చెందిన తుల్లిమిల్లి క్రీస్తురాజు 2022 ఏప్రిల్ 28 రాత్రి ఇంటి సమీపంలోని మరో ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడు. కుటుంబసభ్యులు కేకలు వేయడంతో పారిపోయాడు. మహిళ పోలీసులను ఆశ్రయించగా అప్పటి కొల్లూరు ఏఎస్ఐ కె. బాబురావు కేసు నమోదు చేయగా ఎస్ఐ జె. శామ్యూల్‌రాజీవ్‌కుమార్ చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు బుధవారం విచారణకు రావడంతో సాక్షాధారాలను పరిశీలించిన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) ఆకా పవన్‌కుమార్ నిందితుడికి నెల రోజుల జైలు శిక్ష, రూ. 1 వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున సీనియర్ ఏపీపీ పరిశపోగు సునీల్‌కుమార్ వాదించారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి ముస్లిం మైనారిటీల జీవితాల్లో భావితరాల భద్రత సొంతింటి నిర్మాణం

- పేదల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నాం
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేదలకు వరం
- ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పేదల సొంతింటి కల సాకారానికి పునాదులు వేశామని, ఇది కేవలం శంకుస్థాపనలు మాత్రమే కాదని, పేదల ఆత్మగౌరవమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా స్థానిక తూర్పు నియోజకవర్గంలోని శారదాకాలనీ, పాత గుంటూరు ప్రాంతాల్లో గృహ నిర్మాణాలకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా కేవలం 17 నెలల కాలంలో 3 లక్షలకుపైగా గృహ నిర్మాణాలకు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించిన దాఖలాలు లేవని విమర్శించారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్మించిన టిడ్కో గృహాలను సైతం జగన్ శిథిలం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల నిర్మాణానికి వేగవంతంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇది సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్రంలో నిరుపేదల జీవనోపాధుల మెరుగుదలకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇంటి నిర్మాణమనేది సంతోషాలకు వారధి అని తెలిపారు. ఇది భావితరాలకు అందించే భద్రత అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు చిట్టబత్తిన చిట్టిబాబు, గొల్ల ప్రభాకర్, మహంకాళి నరసింహారావు, వంగర ఏడుకొండలు, నవీన్, డివిజన్ అధ్యక్షులు గుడిమెట్ల దయారత్నం, శ్యామ్, బాబురావు, కాకర్ల శ్యామ్,పొడలి వెంకటేశ్వర్లు, చిన్న బాలకోటయ్య, జయరాం, మోస్యః, జాక్రా తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ది కల్తీ పాలన

- కూటమి పాలన పవిత్రం
- భక్తుల మనోభావాలకు పెద్దపీట
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆలయాల పవిత్రతను కాపాడుతూ అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపడుతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక రైలుపేటలో పురాతన చరిత్ర కలిగిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షునిగా వేదాంతం శ్రీనివాస శర్మతోపాటు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆలయాల ప్రాశస్త్యాన్ని, పవిత్రతను ఇనుమడింపజేసేలా నూతన కమిటీ పని చేయాలని సూచించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని చెప్పారు. గత జగన్ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానానికి సైతం కల్తీ నెయ్యి సరఫరా చేశారని మండిపడ్డారు. సీజీఎఫ్ నిధుల ద్వారా అలయాలను మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రూ.3.50 కోట్లు కేటాయించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.

# "కూటమి" పై మొదలైన ప్రజాగ్రహం



- ◆ప్రజా ఉద్యమ ర్యాలీకి .. విశేష స్పందన
- ◆వైద్య కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీ
- ◆తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి, నాయకులు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంపై ప్రజాగ్రహం ,వ్యతిరేకత మొదలైందని, వైద్య కళాశాల ల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా జరిగిన ప్రజా ఉద్యమ ర్యాలీకి వచ్చిన స్పందనే దీనికి నిదర్శనమని ఆ పార్టీ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డి తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు జరిగిన ప్రజా ఉద్యమ ర్యాలీలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. తాసిల్దార్ చక్రవర్తికి ఈ మేరకు సుధీర్ భార్గవ్ రెడ్డి ఉత్తర నాయకుడు కలిసి వెళ్త పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మాట్లాడుతూ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యాన్ని వైద్య విద్యని దూరం చేస్తుందన్నారు. నాడు వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు 17 మెడికల్ కాలేజీలకు కేంద్రం నుంచి పర్మిషన్ తీసుకొచ్చి 7 మెడికల్ కాలేజీలు అమల్లోకి తీసుకువచ్చి 4 మెడికల్ కాలేజీలు ప్రారంభానికి సిద్ధం చేసి 6 మెడికల్ కాలేజీలు వివిధ నిర్మాణ దశలోకి తీసుకువచ్చారని వివరించారు. పేదవాడికి వైద్య విద్యను వైద్యాన్ని చెరువ చేశాడని గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేస్తూ వారి బినామీలకు కట్ట బేట్టేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గవర్నమెంట్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపేంతవరకు ప్రజల తరపున వైఎస్ఆర్సిపి పోరాడుతుందని తెలియజేశారు. ప్రజా ఉద్యమ ర్యాలీకి విశేష స్పందన లభించింది నియోజకవర్గంలోని పలు గ్రామాలను ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, శ్రీనివాసరావు, భవనం రాఘవరెడ్డి, డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి, కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, చలంచర్ల సాంబశివరావు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ ను ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు

## - మున్సిపల్ కమిషనర్ ఆనంద్



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని హెూటల్ నిర్వాహకులు వ్యాపారస్తులు నిషేధిత ప్లాస్టిక్ ను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఆనంద్ హెచ్చరించారు. బుధవారం బస్టాండ్ సమీపములో గల రెస్టారెంట్లలో , న్యూడిల్స్ పాయింట్లలో మునిసిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. రెస్టారెంట్ నిర్వాహకులతో మాట్లాడుతూ నిల్వ ఉన్న వంట నూనె, నిల్వ ఉన్న చికెన్ ను ఉపయోగించకూడదని ఆదేశించారు. వ్యాపారస్తులు కమర్షియల్ సిలిండర్స్ ను మాత్రమే వినియోగించాలన్నారు.. అదేవిధముగా నిషేధిత ప్లాస్టిక్ కవర్లను, ప్లేట్లను వాడకూడదని విక్రయించకూడదని, యజమానులకు పట్టణ ప్రజలందరికీ తెలిపారు. దీనికి విరుద్ధముగా వ్యాపారము నిర్వహించినవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమములో శానిటరీ ఇన్ స్పెక్టర్ ఎం. విజయ సారధి, సచివాలయ ఎన్విరాన్మెంట్, శానిటరీ సెక్రెటరీలు, శానిటరీ మేస్త్రులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొని యున్నారు.

**రహదారులపై సంచరిస్తున్న 20 ఆవుల తరలింపు**

ప్రధాన వీధుల్లోనూ రహదారులను తిరుగుతూ ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న ఆవులను మున్సిపల్ సిబ్బంది తరలించారు. గతంలో ఈ విషయమై వాటి యజమానులకు చాలా సార్లు నోటీసులు అందించి వారికి అవగాహన కల్పించిన వారి స్పందించలేదు. అలా స్పందించకుండా రోడ్లపైకి వచ్చిన 20 ఆవులను పట్టుకొన్నారు.. మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ పట్టబడిన ఆవులను ఒక రోజులో విడిపించుకొనుటకు ఆవుల యజమానులు ఒక ఆవుకు రూ.500/- లు జరిమానా పురపాల క సంఘానికి చెల్లించాలన్నారు.. 8 రోజుల వరకు యజమానులు స్పందించకపోతే పట్టబడిన ఆవులను సుదూర ప్రాంతములలో ఉన్న గోశాలలకు తరలించెదరని పురపాలక సంఘ కమీషనర్ ఆవుల యజమానులను హెచ్చరించియున్నారు. కార్యక్రమములో శానిటరీ ఇన్ స్పెక్టర్ ఎం. విజయ సారధి సచివాలయ ఎన్విరాన్మెంట్, శానిటరీ సెక్రెటరీలు, శానిటరీ మేస్త్రులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొని యున్నారు.

# డ్రైనేజీ సమస్యలకు యాక్షన్ ప్లాన్ ఉండాలి

## - కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో డ్రైనేజి సమస్యల పరిష్కారానికి ఏఈల వారీగా యాక్షన్ ప్లాన్ కలిగి ఉండాలని, నూతన డ్రైన్ల నిర్మాణాన్ని భవిష్యత్ అవసరాలకు తగిన విధంగా చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ శంకర్ విలాస్ వంతెన పనులు జరుగుతున్న అరండల్ పేట వైపు, నాయుడు పేట తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను, ప్రజల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏఈల వారీగా డ్రైనేజి నెట్ వర్క్ పై సమగ్ర అవగాహన కల్గి ఉండాలన్నారు. ఎక్కడా డ్రైన్ లో మురుగు పారుదల నిలవడానికి లెవల్స్ కారణం కాకూడదని స్పష్టం చేశారు. రానున్న అవసరాలు దృష్టిలో ఉంచుకొని నూతన డ్రైన్లని తగు సామర్ధ్యంతో నిర్మాణం చేపట్టాలన్నారు. శంకర్ విలాస్ వంతెన పనుల దృష్ట్యా డ్రైనేజి వ్యవస్థను ప్రణాళికాబద్దంగా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య, అభివృద్ధి పనులు పరిశీలించి, నగరంలో డంపింగ్ పాయింట్స్ లేకుండా చూడాల్సిన భాధ్యత ప్రజారోగ్య కార్యదర్శులు, అ అధికారులదేనని స్పష్టం చేశారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ఈఈ వేణు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మసీదు నిర్మాణానికి శంకుస్థాపన



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో మసీదుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక లాలాపేట పాత బస్టాండ్ సెంటర్ లో ఇక్బాల్ మసీదు పునర్మిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్బాల్ మసీదు నిర్మాణానికి వ్యక్తిగతంగానూ, ప్రభుత్వపరంగానూ తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముస్లిం అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి కూటమి సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చ్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇమామ్ లు , మౌజన్లకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం కూడా ఎగనామం పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.45 కోట్లు గౌరవ వేతనం విడుదల చేశామని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక బడ్జెట్ లో ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించిందని తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం విజయవాడలో హజ్ యాత్ర నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో మస్జీద్ కమిటీ అధ్యక్షులు అన్సారీ, ముఫ్తీ ముజహిద్, ముఫ్తీ ఇనాయత్తుల, హాఫిజ్, చీష్టి, సలీం, హాజీ తయాబ్, ఖాసీం, ఫరూక్, గౌస్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.